బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మురుకుంట్ల అరవిందశర్మ, పెండ్యాల నాగేశ్, తదితరులు

చైతన్యపురి డివిజన్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు జీవీ సాగర్‌రెడ్డి, విఠల్‌రెడ్డి తదితరులు

బాలాపూర్ చౌరస్తాలో కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మీర్‌పేట డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, తదితరులు

వనస్థలిపురం మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న జిట్టా రాజశేఖర్‌రెడ్డి తదితరులు

నేటి తరానికి కేటీఆర్ ఆదర్శం

- ఆనందోత్సాహాలతో కేటీఆర్ జన్మదిన వేడుకలు
- పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు
- పలు చోట్ల అన్నదానాలు, పండ్లు పంపిణీ
- కేక్‌లు కట్ చేసి సంబురాలు

ఎల్బీనగర్, జూలై 24: టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఎల్బీనగర్, మహేశ్వరం, మలక్‌పేట నియోజకవర్గాల్లో ఘనంగా జరుపుకొన్నారు. కొత్తపేట డివిజన్ రాజీవ్‌గాంధీనగర్‌లో అంగన్‌వాడీ కేంద్రంలో బీఆర్ఎస్ ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మల్లెపాక యాదగిరి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ చిన్నారులకు నోట్ పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రమావత్ దీప్‌లాల్, ఎండీ యాసీన్, జోగు కృష్ణ, బోయ అంజయ్య, వెంకటేశ్, శ్రీలక్ష్మి, రెహానా, అంగన్‌వాడీ టీచర్స్ లక్ష్మమ్మ, కే.కమలా తదితరులు పాల్గొన్నారు.

- చైతన్యపురి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్ కనకదుర్గా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టారు. మాజీ కార్పొరేటర్లు విఠల్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు తోట మహేశ్‌యాదవ్, సీనియర్ నాయకులు సోంటి చంద్రశేఖర్‌రెడ్డి, పవన్, రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్, నరహరి, వీరన్న యాదవ్, అజయ్, కడియం మోహన్, జాఫర్, అంజయ్య, నిరంజన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.
- వనస్థలిపురం: వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి అజయ్ యాదవ్, కామల్ల రవికుమార్, యంజాల రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.
- మన్సూరాబాద్: బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మన్సూరాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి కేక్‌ను కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కిడి రఘువీర్‌రెడ్డి, పోచబోయిన జగదీశ్‌యాదవ్, రుద్ర యాదగిరి, చెంగల్ చంద్రమోహన్, నర్రి అంజయ్యకురుమ, సిద్దగోని జగదీశ్‌గౌడ్, కంచర్ల రాకేశ్‌రెడ్డి, సిద్దగోని నర్సింహాగౌడ్, ప్రవీణ్‌రెడ్డి, భాస్కర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.
- కందుకూరు: మండల యూత్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి.. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి, దాసర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తాండ్ర దేవేందర్, సురుసాని సుదర్శన్‌రెడ్డి, ఎడ్ల ఉదయ్ ముదిరాజ్, బొక్క వెంకట్‌రెడ్డి, ఎగ్గిడి గణేశ్, యాదయ్య, జైపాల్, శ్రీకాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.
- బడంగ్‌పేట: బాలాపూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో మీర్‌పేట డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి హాజరై కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేశ్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు జలా ల్పూర్ సునీతా బాల్‌రాజ్, బీఆర్ఎస్ నాయకులు రాజ్‌కుమార్, మేకల రవీందర్ రెడ్డి, రమేశ్, శ్రీను నాయక్, లలిత జగన్, అంజయ్య, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.
- ఆర్కేపురం: గ్రీన్‌హిల్స్ కాలనీలో బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నాగేశ్ కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, గొడుగు శ్రీనివాస్, సాజీద్, కొండ్ర శ్రీనివాస్, సిద్దగోని వెంకటేశ్‌గౌడ్, జై శ్రీమన్నారాయణ, శ్యాంగుప్తా, పెంబర్తి శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, ముచింతల జగన్, శ్రీరాములు, యాదగిరి, దీపక్, మురళీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.
- చంపాపేట: కర్మన్‌ఘాట్ చౌరస్తాలో బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత గజ్జల మధుసూదన్ రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి పటాకులు కాల్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత, హనుమాన్ ఆలయ ధర్మకర్త గోగిరెడ్డి అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుంకోజు కృష్ణమాచారి, ఎల్బీనగర్ యూత్‌వింగ్ అధ్యక్షుడు రవిముదిరాజ్, డివిజన్ పార్టీ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొంబాయి(యాదగయ్య) ఏరియా కమిటీ సభ్యుడు జగదీశ్‌గౌడ్, నాయకులు కొత్తపేట ప్రభాకర్, శివగౌడ్, గౌర శ్రీనివాస్, బండారి సత్తిరెడ్డి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



కొత్తపేట డివిజన్ రాజీవ్‌గాంధీనగర్‌లో అంగన్‌వాడీ విద్యార్థుల మధ్య కేటీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మల్లెపాక యాదగిరి, రమావత్ దీప్‌లాల్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినంను పురస్కరించుకుని మన్సూరాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి

కర్మన్‌ఘాట్ చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న గజ్జల మధుసూదన్‌రెడ్డి, తదితరులు

కందుకూరులో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

ఆగస్టు 18న తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (టీఆర్‌పీఎస్) ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేస్తున్న ఎన్నికల అధికారులు

మన్సూరాబాద్, జూలై 24: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (టీఆర్‌పీఎస్) నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఎల్బీనగర్, చింతలకుంట, ఎల్‌పీటీ మార్కెట్‌లోని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికల కార్యాలయంలో బుధవారం సంఘం అధ్యక్షుడు వేముల బాలరాజ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా రిటైర్డ్ తాసీల్దార్ రావిరాల నర్సయ్య, రిటైర్డ్ తాసీల్దార్ ఉదయ్‌కుమార్ భువనగిరి, హైకోర్టు అడ్వకేట్ మాచర్ల రంగయ్య వ్యవహరించనున్నారు. ఈ నెల 29 నుంచి 31 వరకు నామినేషన్ల స్వీకరణ, ఆగస్టు 1న స్క్రూటినీ, సింబల్స్ కేటాయింపు, ఆగస్టు 2, 3 తేదీల్లో నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. ఆగస్టు 3 సాయంత్రం 4 గంటలకు ఎన్నికల్లో నిలబడే క్యాండెట్స్ వివరాలు వెల్లడించడం జరుగుతుంది. ఆగస్టు 18న ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్.. అదే రోజు సాయంత్రం 5 గంటలకు కౌంటింగ్ నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన 48,381 మంది పద్మశాలీలు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 101 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఎన్నికల అధికారులు రావిరాల నర్సయ్య, ఉదయ్‌కుమార్ భువనగిరి, మాచర్ల రంగయ్య తెలిపారు. ఎన్నికలను పూర్తి నిష్పక్షపాతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి వల్లకాటి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు చంద మల్లయ్య, కోర్‌కమిటీ సభ్యులు మచ్చ సుధాకర్‌రావు, గంజి శ్రీనివాస్, డిస్ట్రిబ్యూట్ రిజల్యూషన్ కమిటీ సభ్యులు గోశిక యాదగిరి, మార్త రమేశ్, వివిధ జిల్లాల అధ్యక్షులు బూర మల్లేశం, శిరిగాల లక్ష్మినర్సింహా, తిరందాసు ధనంజయ్, వనమాల శంకర్, పురుషోత్తం, బింగి సత్యనారాయణ, ఎలిగేడు గోపి, వనం సుమన్, పరదాములు తదితరులు పాల్గొన్నారు.

స్మితా సబర్వాల్ తక్షణమే క్షమాపణ చెప్పాలి

మన్సూరాబాద్, జూలై 24: సివిల్ సర్వీసెస్‌లో దివ్యాంగులకు రిజర్వేషన్లు అవసరం లేదంటూ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ జోగురాములు అన్నారు. సివిల్ సర్వీసెస్‌లో దివ్యాంగుల రిజర్వేషన్లపై స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం ఎల్బీనగర్‌లోని బీఆర్ అంబేద్కర్, బాబూజ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ జోగురాములు ఆధ్వర్యంలో దివ్యాంగులతో కలిసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఉషారాణి, గ్యార నర్సింహ, మల్లెపాక అనిల్, ముత్యాల విష్ణు, కందుకూరి లక్ష్మయ్య, విజయ్‌కుమార్, జి.నర్సింహ, తాళ్ల మాధవి, అందె దయామని, చిలుక మోహన్, నల్గొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించని పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

సైదాబాద్, జూలై 24: సైదాబాద్ డివిజన్ పరిధిలోని జయనగర్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు లేకుండానే వర్క్‌బుక్స్ ఉపయోగిస్తున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల పేరెంట్స్ సైదాబాద్ జోన్ ఉప విద్యాశాఖ కార్యాయలంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లు లేకపోవటం, వాటిని పరిశుభ్రంగా ఉంచకపోవటంతో తీవ్ర దుర్వాసన వస్తుందని, దీంతో తమ చిన్నారులు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. తాము ఇప్పటికే అనేక మార్లు ఈ విషయాలను పాఠశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవటంలేదని, విద్యాశాఖ అధికారులు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్‌ను కోరారు. విద్యార్థుల పేరెంట్స్ అబ్దుల్ అజీజ్, అబ్దుల్ వాజీద్, షేక్ రషీద్, మహేశ్, అహ్మద్, నూర్ మహ్మద్, రఫీ, మస్తాన్ తెలిపారు.

కర్మన్‌ఘాట్ క్రాంతి క్లబ్ ఆవరణలో నూతనంగా నిర్మించిన పోచమ్మ అమ్మవారి ఆలయ ప్రారంభంతో పాటు ఆగస్టు 6 నుంచి 10 వరకు అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఎరుకల విశ్వనాథ్‌గౌడ్ తెలిపారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో బ్రోచర్‌ను ఆవిష్కరించారు. – చంపాపేట, జూలై 24

ఏరియా దవాఖాన ఆకస్మిక తనిఖీ

రంగారెడ్డి, జూలై 24(నమస్తే తెలంగాణ): వనస్థలిపురంలోని ఏరియా దవాఖానను కలెక్టర్ శశాంక ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని వైద్య సిబ్బంది, రోగులకు సంబంధించిన వార్డులను పరిశీలించారు. పార్కింగ్ సమస్య దృష్టికి రావడంతో వెంటనే పార్కింగ్ సమస్యను పరిష్కరించాలని తాసీల్దార్‌కు సూచించారు. విధుల నిర్వహణలో సిబ్బందికి వసతులు కల్పించాలని ఏరియా దవాఖాన అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దవాఖానలోని సీవరేజ్, డ్రింకింగ్ వాటర్ సమస్యలను పరిష్కరించాలని హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్, సీవరేజ్ బోర్డు అధికారులకు చెప్పామన్నారు. అదేవిధంగా లిఫ్టు మరమ్మతులు, మరుగుదొడ్లు, అదనపు గదుల నిర్మాణం, సిటీస్కాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు టీఎస్ఎంఐడీసీ అధికారులతో చర్చించినట్లు తెలిపారు. మహేశ్వరం మెడికల్ కాలేజీకి సంబంధించిన డాక్టర్లు, ప్రొఫెసర్లు వారి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా.. వాటిని పరిష్కరిస్తామన్నారు. మహేశ్వరం మెడికల్ కాలేజ్ నిర్వహణ కోసం చేపడుతున్న పనులను ఈ సందర్భంగా కలెక్టర్, ఇబ్రహీంపట్నం ఆర్డీవో, టీఎస్ఎంఐడీసీ అధికారులు, మండల అధికారుల బృందంతో పరిశీలించారు. కలెక్టర్ వెంట డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రాజు యాదవ్, హయత్ నగర్ తాసీల్దార్, డాక్టర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు.

వనస్థలిపురంలోని ఏరియా దవాఖానను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ శశాంక

కాలనీ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి

ఆర్కేపురం, జూలై 24: ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త రిక్షాల్లో వేయాలని సరూర్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుజాత అన్నారు. బుధవారం సరూర్‌నగర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెత్త సేకరించే రిక్షాను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌చార్జి నీలిమ, ఎస్ఎఫ్ఏ శ్రీను. కాలనీ ఇన్‌చార్జి అధ్యక్షుడు మారోజు శ్రీనివాసరావు, కోశాధికారి సాయికిరణ్, మధుసూదన్‌రెడ్డి, విజయ్‌కుమార్, నరేశ్, సుధాకరచారి, ఎంవీఎస్.ప్రసాద్, మురళీ కౌండిన్య, కనకారావు, వెంకటసాయి తదితరులు ఉన్నారు.

వెంకటేశ్వర కాలనీలో చెత్త రిక్షాను ప్రారంభిస్తున్న డీసీ సుజాత

మండల పరిషత్ సూపరింటెండెంట్ బదిలీ

రహమాన్

కందుకూరు, జూలై 24: మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ అక్తర్ రహమాన్‌ను రంగారెడ్డి జిల్లా పరిధిలోని మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్‌గా బదిలీ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మొయినాబాద్ మండల సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న సులోచనను కందుకూరు మండల పరిషత్ సూపరింటెండెంట్‌గా నియమించారు. దీంతో రహమాన్ బదిలీపై వెళ్లడంతో సిబ్బంది, ప్రజాప్రతినిధులు విచారం వ్యక్తం చేశారు. వివాద రహితుడుగా పలువురి మన్ననలను పొందారు.

సమాజసేవా రంగంలో విశిష్టసేవలు అందించిన మోగుళ్లపల్లి ఉపేందర్ గుప్తాకు కోడి రామకృష్ణ అవార్డుతో సత్కరిస్తున్న మాజీ మంత్రి టీజీ వెంకటేశ్, సినీ హీరోలు మురళీమోహన్, సుమన్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాల్వ సుజాత – ఎల్బీనగర్, జూలై 24

రోడ్డు ప్రమాదాల నివారణలో ఆర్టీసీ డ్రైవర్ల పాత్ర గొప్పది

ఉత్తమ డ్రైవర్లను సన్మానిస్తున్న ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు, చిత్రంలో డిపోల మేనేజర్లు విజయ్, శ్రీనివాసరావు

హయత్‌నగర్, జూలై 24: రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ఆర్టీసీ డ్రైవర్ల పాత్ర గొప్పదని వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం హయత్‌నగర్ ఆర్టీసీ డిపో-1, 2లల్లో రోడ్డు ప్రమాద రహిత వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ.. ఆర్టీసీ డ్రైవర్ నిబద్ధతతో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా క్రమశిక్షణతో బస్సులు నడుపుతారని అన్నారు. రోడ్డు మీద జరిగే ప్రమాదాలను ముందే పసిగట్టి, ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా తమ డ్యూటీలను సక్రమంగా నిర్వర్తిస్తూ ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేరుస్తున్నారని తెలిపారు. డ్రైవర్లు ఎవరైనా మద్యం సేవించి, సెల్‌ఫోన్లు మాట్లాడుతూ డ్యూటీలు చేయకూడదని, అలాంటి సమయంలో ప్రమాదాలు జరగడానికి అవకాశ ముందన్నారు. రోడ్డు పక్కన ఆర్టీసీ బస్సులకు నిర్దేశించిన బస్‌స్టాపుల్లోనే బస్సులను నిలుపాలని, రోడ్డు మధ్యలో నిలిపితే ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతాయని వివరించారు. రోడ్డు మధ్యలో గాని, రాంగ్ రూట్‌లో గాని వాహనాలతో డ్రైవింగ్ చేయరాదని సూచించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఎలాంటి ప్రమాదాలు చేయని డ్రైవర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో-1 మేనేజర్ విజయ్, డిపో-2 మేనేజర్ శ్రీనివాసరావు, సహాయ మేనేజర్లు విజయకుమారి, రమాదేవి, ఉద్యోగులు మైస నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

హిందువుల ఆరాధ్యదైవం ఏడుకొండల వెంకన్న స్వామిపైన అనుచిత వాఖ్యలు చేసిన కదిరే కృష్ణపై చర్యలు తీసుకోవాలని సీఐ సైదిరెడ్డికి ఫిర్యాదు చేస్తున్న వీహెచ్‌పీ వివేకానందనగర్ జిల్లా నాయకులు కల్లె మధుసూదన్‌రెడ్డి, కీర్తిగారి అనంతాచారి, బాల్‌రాజు, సాయి తదితరులు – ఎల్బీనగర్, జూలై 24

వర్షాకాలం దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

హయత్‌నగర్, జూలై 24: వర్షాకాలం దృష్ట్యా డివిజన్‌లోని ముంపు కాలనీల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం మార్నింగ్ వాక్‌లో భాగంగా హైకోర్టు కాలనీలో కాలనీవాసులతో కలిసి పర్యటించి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్, మురళీకృష్ణ, మోహన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

బోనాల పనులను సకాలంలో పూర్తి చేయాలి

సైదాబాద్, జూలై 24: బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని సైదాబాద్ డివిజన్ పరిధిలోని జయనగర్, గాంధీనగర్, హరిజనబస్తీలోని ఆలయాల వద్ద జరుగుతున్న పనులను బుధవారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ బన్సీలాల్, ఏఈ వెంకన్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

- అధ్వానంగా టాయిలెట్స్.. మరమ్మతులు చేయాలి
- తాను చేసిన ప్రతిపాదనకు మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు
- డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్

బడంగ్‌పేట, జూలై 24: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీచేయడం సంతోషకరమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తాను చేసిన ప్రతిపాదనను మంత్రి శ్రీధర్‌బాబు సానుకూలంగా స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. పాఠశాలలో ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశాలు జారీచేస్తే.. బడంగ్‌పేట మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తన పేరును ప్రస్తావించక పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తే సమాచారం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను గతంలో మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో సాధ్యమైనంత మేరకు సమస్యలను పరిష్కరించారని గుర్తు చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఇబ్రాం శేఖర్ డిమాండ్ చేశారు.

IN THE COURT OF THE HON'BLE VI ADDL JUNIOR CIVIL JUDGE, R.R DISTRICT AT: LB NAGAR
O. S. NO. 452 OF 2024

Between:
C. SUDHEER KUMAR AND OTHERS
.... PLAINTIFFS
AND
1. THE TAHSILDAR, SAROORNAGAR,
Office : Road No.13, Saroor Nagar, Gayathri Nagar, Ranga Reddy, Telangana & Another
... DEFENDANTS

To,
The all concerned
Please take notice that the above named plaintiffs filed above mentioned suit against the defendants claiming that they are the Legal Heirs of Late. Smt C. Prabhavathi and praying the Hon'ble court for declaring them as her Legal Heirs. The above suit stands posted to 08-08-2024 At: 10:30 AM before VI Addl Junior Civil Judge R.R District, at L.B Nagar for the appearance of any person who may have an claim or objection for the same, to appear either in person or through their counsel duly instructing, otherwise the above matter will be decided according to law.
// BY ORDER OF THE COURT //
Sd/- **H. SUDHAKAR RAO,** Advocate & Associates having their office at 6-3-352/2&3, Astral Heights Complex, Beside Shanbagh hotel, 6(B), Banjara Hills, Road No-1, Hyderabad- 500034. Cell No. 9866012678.